నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

RNI - TELTEL/2023/87644

సంచిక : 175 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 4-10-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

పాఠశాలలోని పాఠాలె కాకుండ
నీతికథలు చదువు నియమముగను
పుస్తక పఠనమ్ము పునీతు జేయురా
విజయలక్ష్మి వాక్కు వినుర నరుడ

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.




# పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

- ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,**

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు. ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా మనకు ఉందన్నారు. శుక్రవారం దిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ 2025లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి. ఆంక్షలు, సుంకాలు, -మిగతా 2 లో



# అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్

## కులమతాలతో విడదీసి పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదు

- ఎక్కడో ఏదో జరిగిందని .. ఇక్కడ జరుగుతుందటే పొరపాటు
- భిన్నత్వంలో ఏకత్వం మన బలం అన్న వెంకయ్య
- దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మిలకు అభినందన



**హైదరాబాద్,**

వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడారు. తొలుత వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం, -మిగతా 2 లో




# కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్

- తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వం
- రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీల సభల నిషేధం
- మద్రాస్ హైకోర్టు కీలక ఆదేశాలు

**చెన్నై**

తమిళనాడు లోని కరూర్ లో సెప్టెంబర్ 27న జరిగిన తొక్కిసలాటలో 41మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటుకు మద్రాసు హైకోర్టు శుక్రవారం నాడు ఆదేశించింది. ప్రామాణిక కార్యాచరణ విధానాలు రూపొందించేంత వరకూ రాష్ట్ర, జాతీయ హైవేల వెంబడి రాజకీయ పార్టీల ర్యాలీలపై తాత్కాలిక నిషేధం విధించింది. విజయ్ ర్యాలీలో తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ భారతీయ జనతా పార్టీ నేత ఉమా ఆనందన్ వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. టీవీకే నేతలు ముందస్తు బెయిలు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై ఆదేశాలను జస్టిస్ సెంథిల్ కుమార్ రిజర్వ్ చేశారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొజీజర్లు ఖరారు చేసేంతవరకూ రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీలు ఎలాంటి బహిరంగ సభలు, కార్యక్రమాలు నిర్వహించకుండా -మిగతా 2 లో



# ఇక సిందూర్ 2.0నే..

- పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తే గట్టి సమాధానం
- ప్రపంచపటంలో పేరు లేకుండా చేస్తాం
- పాక్‌కు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరిక

**న్యూఢిల్లీ**

ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశం పాకిస్థాన్ కు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం నాడు దిమ్మతిరిగే వార్నింగ్ ఇచ్చారు. భారత్‌లో ఉగ్రవాదాన్ని స్పానర్స్ చేసే చర్యలను పాక్ మానుకోకుంటే ఆ దేశం ప్రపంచ పటం నుంచి కనుమరుగవుతుందని హెచ్చరించారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్లో చూపించిన సంయమనాన్ని ప్రతిసారీ చూపించలేవని అన్నారు. ఈసారి నిర్ణయాత్మక, అత్యంత శక్తివంతమైన సమాధానం ఇస్తుందని చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్ 1.0లో చూపిన సంయమనాన్ని ఈసారి చూపించం. ప్రపంచ పటంలో ఉండాలనుకుంటోందో, లేదో తేల్చుకునేలా ఈసారి పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఉంటుంది. ప్రపంచ పటంలో పాక్ ఉండదలిస్తే మాత్రం ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేయడం ఆపితీరాలి' అని జనరల్ ద్వివేది -మిగతా 2 లో



# దామోదర్ రెడ్డికి సీఎం రేవంత్ నివాళి

- కాంగ్రెస్ పెద్ద నాయకుడిని కోల్పోయిందని వెల్లడి

**హైదరాబాద్,**

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. హైదారాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దామోదర్‌రెడ్డి బుధవారం రాత్రి మృతిచెందారు. ప్రజల సందర్శనార్థం ఇవాళ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు.దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రైతు -మిగతా 2 లో



# తెలంగాణలో ఆర్థిక విధ్వంసం

- జీఎస్టీ వసూళ్లే ఇందుకు నిదర్శనం
- కాంగ్రెస్ పాలనపై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ విధ్వంసానికి గురైందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాజాగా, సెప్టెంబర్ నెలలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్ల వృద్ధి రేటులో -మిగతా 2 లో



# ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 23 నుంచి ఫస్ట్ ఇయర్, 24నుంచి సెకండ్ ఇయర్ పరీక్షలు

**అమరావతి**

ఏపీలో ఇంటర్ పరీక్షలకు షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని ఇంటర్ బోర్డు ఓ ప్రకటనలో వెల్లడించింది. ఫిబ్రవరి 23 నుంచి ప్రథమ సంవత్సరం, ఫిబ్రవరి 24 నుంచి ద్వితీయ ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతాయని పేర్కొంది. జనరల్ కోర్సులకు ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు; ఒకేషనల్ కోర్సులకు జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు రెండు సెషన్లలో ఉంటాయని -మిగతా 2 లో

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

## కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు బుద్ధి చెబుతాం

- కరీంనగర్, సిరిసిల్లపై బీజేపీ జెండా ఎగరేస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ ధీమా



**కరీంగనర్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలను ప్రజలు గట్టిగా ఓడించేందుకు ఎదురు చూస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాధ్యక్షులు, జడ్పీటీసీ ప్రభారీలతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ జిల్లా పరిషత్ పీఠంపై కాషాయ జెండా ఎగరేయడం ఖాయమని, సిరిసిల్ల జడ్పీ పీఠం కూడా ఈసారి బీజేపీ ఖాతాలో చేరబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు జరగాలని ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని సంజయ్ తెలిపారు. -మిగతా 2 లో

# రక్షణశాఖ భూములు అప్పగించండి




- హైదరాబాద్ అభివృద్ధికి అవే కీలకం
- కంటోన్మెంట్ బకాయిలు కూడా చెల్లించండి
- కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు పొన్నం వినతి

**హైదరాబాద్,**

హైదరాబాద్ నగరంలోని రక్షణశాఖ భూములను రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉపయోగించేందుకు అనుమతివ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్.. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు. జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, -మిగతా 2 లో

# భారతీయ సినిమాలంటే చాలా ఇష్టం..

- వాటి ప్రసారం కోసం రష్యాలో ప్రత్యేక టెలివిజన్ ఛానెల్ ఉంది : పుతిన్



**న్యూఢిల్లీ**

భారత్-రష్యా మధ్య మంచి సంబంధాలు ఉన్న విషయం తెలిసిందే. రాజకీయంగా, దౌత్యపరంగా రెండు దేశాల మధ్య మంచి సంబంధాలు కొనసాగుతున్నాయి. రష్యా చమురు కొనుగోలు కారణంగా భారత్‌పై అగ్రరాజ్యం అమెరికా విధించిన అధిక టారిఫ్‌లతో మాస్కోతో న్యూఢిల్లీ బంధం మరింత బలపడుతోంది. ఈ నేపథ్యంలో భారత్‌పై రష్యా అధినేత పుతిన్ తన ప్రేమను చాటుకున్నారు. భారతీయ సినిమాలంటే తనకు చాలా ఇష్టమని తెలిపారు. ఇండియన్ ఫిల్మ్స్ కు రష్యాలో భారీ ప్రజాదరణ ఉందని అన్నారు.నల్లసముద్రంలోని రిసార్ట్ నగరం సోచిలో జరిగిన చర్చా కార్యక్రమంలో పుతిన్ మాట్లాడుతూ.. భారతీయ సినిమాలపై తన ప్రేమను చాటుకున్నారు. 'భారత దేశమే కాదు.. భారతీయ సినిమాలంటే మాకు చాలా ఇష్టం. అందుకే భారతీయ -మిగతా 2 లో

# పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

(మొదటి తరువాయి)

విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బ తీస్తున్నాయి. ఇవి భారత్‌కు కూడా దెబ్బే. కానీ, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉందని నిర్మల అన్నారు. మన ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోంది. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరిగి రాస్తున్నాయి. గతంలో బలమైన సంబంధాలు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయి. అయితే, మనం ఎదుర్కొంటున్నది తాత్కాలిక అంతరాయం మాత్రమే కాదు.. నిర్మాణాత్మక మార్పులు' అని ఆమె అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందన్నారు. ఇందుకు అనేక విధాలుగా కసరత్తు చేసిందన్నారు. భారత్ ఆర్థిక పురోగతి కారణంగానే గట్టిగా నిలబడగలుగుతోందన్నారు.

# కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్

(మొదటి తరువాయి)

హైకోర్టు తాత్కాలిక నిషేధం విధించింది. కరూర్ తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ బీజేపీ నేత వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. మధురై హైకోర్టు బెంచ్‌ను ఆశ్రయించాలని సూచించింది. తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. నమక్కల్ ఎస్పీ కూడా ఇందులో ఉంటారు. ఈ ఘటనకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను తక్షణం సిట్‌కు అప్పగించాలని ఆదేశించింది హైకోర్టు. టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, జాయింట్ సెక్రటరీ సీటీఆర్ నిర్మల్ కుమార్ వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పైనా తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. నేపాల్‌లో జరిగిన తరహాలో రివల్యూషన్‌ను తమ పార్టీ తీసుకురానున్నట్టు పేర్కొంటూ టీవీకే నేత ఆధవ్ అర్జున్ చేసిన ట్వీట్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయనపై దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. తన ట్వీట్‌ను ఆధవ్ అర్జున్ ఆ తర్వాత తొలగించారు.

# దామోదర్ రెడ్డికి సీఎం రేవంత్ నివాళి

(మొదటి తరువాయి)

కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి తదితరులు ఉన్నారు. దామోదర్ రెడ్డి, తాను ఒకేసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టామని, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని కోదండరెడ్డి కొనియాడారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నాయని... కోలుకుని తిరిగి పార్టీలో ఉంటారని తాము భావించామన్నారు. ఆయన మృతి ఉమ్మడి నల్గొండ జిల్లాకే కాదు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఖమ్మం జిల్లా, లింగాల గ్రామంలో జన్మించిన దామోదర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో నల్గొండ జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గం నుంచి నాలుగు పర్యాయాలు ఎంఎల్ఏగా ఎన్నికయ్యారు. సూర్యాపేట నుంచి ఒక పర్యాయం ఎంఎల్ఏగా విజయం సాధించారు. 2023 చివరలో జరిగిన ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. దామోదర్‌రెడ్డిని ఆయన అభిమానులు 'టైగర్' అని ముద్దుగా పిలుచు కుంటారు. ఆయన అంత్యక్రియలు తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. దామోదర్ రెడ్డి పార్థివదేహాన్ని కడసారి సందర్శించేందుకు సూర్యాపేటలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేస్తున్నారు. దామోదర్ రెడ్డి మరణం పట్ల సిఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు.

# ఇక సిందూర్ 2.0నే..

(మొదటి తరువాయి)

అన్నారు. బికనీర్ మిలట్రీ స్టేషన్‌తో సహా పలు ఫార్వార్డ్ ఏరియాల్లో శుక్రవారం నాడు ఉపేంద్ర ద్వివేది పర్యటించారు. బలగాల సన్నద్ధతను అంచనా వేసేందుకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. మిలట్రీ సీనియర్ అధికారులు, వెటరన్స్, సివిల్ డిగ్నటరీలతో ఆయన సమావేశం అయ్యారు. ఆధునికీకరణ, యుద్ధ సన్నాహకాలు, అడ్వాన్సింగ్ టెక్నలాజికల్ సామర్థ్యాలు, ఆపరేషనల్ ఎక్స్‌లెన్స్‌కు ఆర్మీ కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

(మొదటి తరువాయి)



తెలిపింది. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు (ఆదివారాల్లో సహా) రెండో సెషన్ ఉంటాయని తెలిపింది. అయితే, ఇది తాత్కాలిక షెడ్యూల్ మాత్రమేనని.. పండుగల్లో సెలవుల దృష్ట్యా అవసరమైతే ఈ షెడ్యూల్‌లో కొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందని ఇంటర్ బోర్డు కార్యదర్శి డా.నారాయణ భరత్ గుప్తా తెలిపారు.

# అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్

(మొదటి తరువాయి)

జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందర్నీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ప్రేమిస్తారని.. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని చెప్పారు. ప్రముఖ సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని.. చాలా కొత్తగా ఉందని చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనమంతా కలిసి ఉన్నామని చెప్పడంతో పాటు ఒకరికి ఒకరమన్న ధైర్యం కల్పించిందన్నారు. 2005 నుంచి ఇప్పటి వరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం తమకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుందన్నారు. దత్తాత్రేయతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని.. దీనికి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని నాగార్జున చెప్పారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమన్నారు. శ్రీరాముడి కాలం నుంచి నేటి వరకు ఇది కొనసాగుతోందన్నారు

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

(మొదటి తరువాయి)


'కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలు నిర్వీర్యమయ్యాయి. నిధులేమీ లేక అభివృద్ధి పనులు ఆగిపోయాయి. గ్రామాల్లో సర్పంచులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. చాలా మంది అప్పులు తీరచేయలేక ఊళ్లను వదిలి నగరాలకు వలస వెళ్ళారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఇప్పుడు బీజేపీని అధికారంలోకి తెచ్చి అభివృద్ధి దిశగా నడిపించేందుకు ప్రజలంతా కసరత్తు చేస్తున్నారని అన్నారు. మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, వృద్ధులు, తాజా మాజీ సర్పంచులు, ఉద్యోగులే ఈసారి బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లుగా నిలుస్తారని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ఈ వర్గాలందరికీ అన్యాయం జరిగింది. హామీలు ఇచ్చి ఒక్కటినీ అమలు చేయలేదు. మహిళలకు నెలనెలా 2500 రూపాయలు, వృద్ధులకు పెన్షన్ పెంపు, రైతులకు రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు, విద్యార్థులకు భరోసా కార్డులు ? అన్నీ మోసమే అయ్యాయి. ఈసారి ఈ వర్గాలే కాంగ్రెస్ కు బుద్ధి చెప్పబోతున్నారని



మండిపడ్డారు. అభ్యర్థుల టిక్కెట్ల విషయంలో బీజేపీ ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, రాష్ట్ర నాయకత్వం సర్వేలు నిర్వహిస్తోందని సంజయ్ తెలిపారు. గెలిచే అవకాశం ఉన్న వారికే టిక్కెట్లు ఇస్తాం. టిక్కెట్ రాకపోయినా బాధపడొద్దు. పార్టీ పదవుల రూపంలో గౌరవం, సహాయం అందిస్తాం. కానీ పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కష్టపడాలి. పార్టీకి వ్యతిరేకంగా పనిచేయడం కన్నతల్లికి ద్రోహం చేసినట్లే. అలాంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర నిధులతోనే సాధ్యమయ్యాయని సంజయ్ గుర్తుచేశారు. ఉపాధి హామీ పనులు, ప్రధాని సడక్ యోజన, సీఐఆర్ఎఫ్ నిధులతో రహదారులు, కమ్యూనిటీ హాళ్లు, బోర్లు ఇవన్నీ మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధుల వల్లే సాధ్యమయ్యాయి. కాంగ్రెస్ పాలనలో పంచాయతీలకు ఒక్క పైసా కూడా రాలేదు. బీఆర్ఎస్ గెలిచినా పరిస్థితి మారదు. గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న స్థానిక నాయకులు, సిరిసిల్ల జిల్లా నాయకుడు సురేందర్ రావు సహా పలువురు నేతలు బండి సంజయ్ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు.

## భారతీయ సినిమాలంటే చాలా ఇష్టం..

(మొదటి తరువాయి)



సినిమాలను రాత్రి, పగలు ప్రసారం చేసేందుకు ఓ ప్రత్యేక టెలివిజన్ ఛానెల్‌ను నిర్వహిస్తున్నాం. బహుశా భారత సినిమాల ప్రసారానికి ప్రత్యేక టెలివిజన్ ఛానల్ ఉన్న ఏకైక దేశం రష్యానే కావొచ్చు' అని పుతిన్ వ్యాఖ్యానించారు. రష్యా-భారత్ మధ్య రాజకీయంగా, దౌత్యపరంగానే కాకుండా సాంస్కృతిక, మానవతా సంబంధాలు కూడా బలంగా ఉన్నాయని పుతిన్ తెలిపారు. తమ దేశంలో చాలా మంది భారతీయ విద్యార్థులు చదువుతున్నారన్నారు. భారతీయ సంస్కృతి, సినిమాల పట్ల రష్యన్లకు చాలా ఆసక్తి ఉందని పుతిన్ ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. కాగా, సోవియట్ కాలం నుంచే భారతీయ సినిమాలకు రష్యాలో మంచి ఆదరణ ఉంది. రాజ్ కపూర్, మిథున్ చక్రవర్తి వంటి బాలీవుడ్ తారల పేర్లు రష్యాలోని ప్రతీ ఇంట్లో వినిపిస్తాయి. 1982లో మిథున్ చక్రవర్తి నటించిన బ్లాక్‌బస్టర్ 'డిస్కో డాన్సర్' సోవియట్ హయాంలో అత్యధిక వసూళ్లు రాబట్టిన భారతీయ చిత్రంగా నిలిచింది.

# తెలంగాణలో ఆర్థిక విధ్వంసం

(మొదటి తరువాయి)

తెలంగాణ దేశంలోనే అట్టడుగున ఉండటం దారుణమని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి సంబంధించిన మరో స్పష్టమైన సూచిక ఇదేనని ఆయన పేర్కొన్నారు. సరిగ్గా రెండేళ్ల క్రితం, కేసీఆర్ సమర్థ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. జీఎస్టీ వృద్ధిలో ఈ పతనం, రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఎంత విధ్వంసం పాలయ్యిందో చెప్పే ఒక నిదర్శనమని కేటీఆర్ ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం నుండి ఐటీ వరకూ అన్ని రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి దన్ను ఇవ్వడంతో ఆర్థికవ్యవస్థ పరుగులు తీసి, రికార్డులు తిరగరాసిందని కేటీఆర్ తెలిపారు. కానీ, నేడు కాంగ్రెస్ పాలనలో, పండుగ వచ్చినా, పబ్బం వచ్చినా కూడా అన్ని రంగాలూ నేలచూపులే చూస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం నుండి రియల్ ఎస్టేట్ వరకూ అన్ని రంగాల్లోనూ దైన్యమే తాండవిస్తోందని మండిపడ్డారు. అరాచకత్వం, అవినీతి, అనుభవలేమి కలగలసిన రేవంత్ పాలనలో తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి గురవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధ్వంసాన్ని వెంటనే ఆపడానికి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.

# రక్షణశాఖ భూములు అప్పగించండి

(మొదటి తరువాయి)

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణెళిశ్ సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని హైదరాబాద్‌లో రాజ్‌నాథ్‌సింగ్‌కు మంత్రి పొన్నం అందజేశారు. హైదరాబాద్‌కు వచ్చిన రాజ్‌నాథ్‌కు ఆయన ఘనంగా స్వాగతం పలికారు. అదే సమయంలో వినతి పత్రాన్ని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని పొన్నం ఆశాభావం వ్యక్తం చేశారు. జంట నగరాల్లో ప్రజలకు కీలకమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో రక్షణ శాఖ భూములు ఎంతో ఉపయోగపడతాయని, కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి యూజర్ ఛార్జీల కింద వచ్చే దాదాపు రూ.వెయ్యి కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని రక్షణమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ బకాయిలను సకాలంలో విడుదల చేయడం వల్ల రక్షణ శాఖ పరిధిలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం, అవసరమైన పౌర సేవలు కొనసాగించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు లభిస్తుందని పొన్నం వివరించారు. ప్రజా వినియోగం కోసం కొన్ని రక్షణ భూములను ఇవ్వడానికి



అంగీకరించినందుకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్న మంత్రి పొన్నం.. ఈ భూములను అప్పగించే పక్రియను వేగవంతం చేయాలని కోరారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు వీలైనంత త్వరగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాజ్‌నాథ్ సింగ్‌కు అందించిన వినతి పత్రంలో పొన్నం అభ్యర్థించారు. మంత్రి పొన్నం తన లేఖలో రక్షణ శాఖ భూములను ప్రజా ప్రయోజనాల కోసం తెలంగాణ ప్రభుత్వానికి కేటాయించేందుకు కేంద్రం సానుకూలంగా ముందుకు రావడంపై ధన్యవాదాలు తెలిపారు. భూమి అప్పగింపు పక్రియను వేగవంతం చేయాలని కోరారు. నగరాభివృద్ధి, పౌర సౌకర్యాల కోసం జరుగుతున్న మౌలిక సదుపాయాలు, మొబిలిటీ ప్రాజెక్టులకు ఈ భూమార్పిడి అత్యవసరమని గుర్తు చేశారు. అదే విధంగా, గత కొంతకాలంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు జరగకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ దృష్ట్యా ఎన్నికలు త్వరితగతిన నిర్వహించాలంటూ రక్షణ మంత్రిని అభ్యర్థించారు. హైదరాబాద్ అభివృద్ధి దిశలో రక్షణ శాఖ అవసరమైన చర్యలు తీసుకుంటుందనే విశ్వాసం తనకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖలో పేర్కొన్నారు.

## 2025 అక్టోబర్ 4, శనివారం తెలుగు పంచాంగం




మాసం -పక్షం

ఆశ్వయుజ మాసం

శుక్ల పక్షం

తిథి

ద్వాదశి: అక్టోబర్ 3 ఉదయం 6:33 అక్టోబర్ 4 సాయంత్రం 5:09 వరకు

త్రయోదశి: అక్టోబర్ 4 సాయంత్రం 5:09 అక్టోబర్ 5 మధ్యాహ్నం 3:04 వరకు

నక్షత్రం

ధనిష్ఠ: అక్టోబర్ 3 ఉదయం 9:34 అక్టోబర్ 4 ఉదయం 9:09 వరకు

శతభిషం: అక్టోబర్ 4 ఉదయం 9:09 అక్టోబర్ 5 ఉదయం 8:01 వరకు

శుభ సమయాలు

బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:34 - 5:22

అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:41 - 12:28

అమృతకాలం: తెల్లవారు జాము 1:08 -2:39

అశుభ సమయాలు

రాహుకాలం: ఉదయం 9:07 - 10:36

యమగండం: మధ్యాహ్నం 1:33 - 3:01

గుళికా: ఉదయం 6:10 - 7:39

దుర్ముహూర్తం: ఉదయం 7:45 - 8:32

వర్జ్యం: సాయంత్రం 4:00 - 5:31

# ఘనంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జన్మదిన వేడుకలు

-"పట్నం ప్రజల అభివృద్ధే నా ధ్యేయం

-ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతాను"

-ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విజయదశమి నాడు జన్మించిన విజయశీలి నాయకుడు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని తొర్రూరు క్యాంపు కార్యాలయం ఉదయం నుంచే సందడిగా మారింది. ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం వేద పండితుల ఆశీర్వాదాలతో ప్రారంభమైన వేడుకలు రాత్రి వరకు ఉత్సాహభరితంగా కొనసాగాయి. ఏపూరి సోమన్న కళా బృందం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అభిమానులను అలరించాయి. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల ప్రజానీకం హాజరై ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ'ప్రజలకు సేవకుడిగా ఉంటాను. అభివృద్ధికి చిరునామాగా నిలుస్తాను. ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల నిబద్ధతతో ముందుకు సాగుతాను. ప్రతి ఒక్కరి శుభాకాంక్షలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు.

## జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా కప్పాటి పాండురంగా రెడ్డి నియామకం



**సరూర్ నగర్, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దసరా పండుగను పురస్కరించుకుని రాష్ట్ర జాగృతి సంస్థ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా కప్పాటి పాండురంగా రెడ్డిను నియమించింది. ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ 'జాగృతి లక్ష్యం సామాజిక తెలంగాణను నిర్మించడం. సామాజిక న్యాయం, సమానత్వం, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పోరాటం చేయడం మా ధ్యేయం. రాష్ట్రంలో అసమానతలను తగ్గించి, సమగ్ర సమాజ నిర్మాణం వైపు అడుగులు వేయాలి. తెలంగాణ సాధనలో అందరం ఐక్యంగా పోరాడి విజయాన్ని సాధించాం. ఇప్పుడు సామాజిక తెలంగాణ కోసం ఐక్యంగా పనిచేయాలి" అని పేర్కొంది.

**అనంతరం కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ**
"ఆత్మగౌరవంతో కూడిన తెలంగాణ కోసం, పేదల పక్షాన నిలిచి, సామాజిక తెలంగాణ సాధనకు క్రమశిక్షణతో కట్టుబడి పనిచేస్తాను. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే నా లక్ష్యం. జాగృతి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిబద్ధంగా పనిచేస్తాను" అని తెలిపారు.

## అంగరంగ వైభవంగా దుర్గామాత నిమజ్జనం





**ఎలిగేడు, అక్టోబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండల కేంద్రంలోని శ్రీ భవాని లింగేశ్వర ఆలయంలో మరియు సాయిబాబా ఆలయంలో నెలకొల్పిన దుర్గామాత నిమజ్జన కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం నిర్వహించారు. గ్రామంలో ప్రధాన రహదారుల గుండా అమ్మవారి శోభాయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆటపాటలతో కోలాటాలతో సందడి చేశారు. మహిళలు మంగళ హారతులతో అమ్మవారి రథం ముందుకు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని అక్కచెరువు వద్ద దుర్గామాతను నీటిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలోఉత్సవ కమిటీ సభ్యులు మామిడాల రమేష్, బుర్ర అజయ్, పోరండ్ల కుమార్, సత్తు రఘు, శ్రీకాంత్, రమేష్, మహిళలు, భవాని దీక్షపరులు పాల్గొన్నారు.

## యాచారం లో గాంధీ జయంతి వేడుకలు




**ఇబ్రహీం పట్నం అక్టోబర్ 2 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాచారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు విరబోమల . శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా భారతదేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో PR ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రొద్దుటూరి.రవీందర్ గుప్త, వాసవి క్లబ్ జెడ్ సి ప్రొద్దుటూరు సురేందర్ గుప్త, ఆర్యవైశ్య సంఘ నాయకులు మురళి కృష్ణ గుప్త, సంతోష్ గుప్తా సురేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు .

## దుర్గామాత ప్రత్యేక పూజలు ఉప్పల శ్రీనివాస్ గుప్త



**మేడ్చల్ అక్టోబర్ 03(నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
దేవి నవరాత్రులు సందర్భంగా మల్కాజ్ గిరి లో శోభన్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ముక్కుపుడకను రూ.1,15,000కి కైవసం చేసుకున్న బూర్గుల నవీన్ కుమార్



**మహేశ్వరం, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో విజయదశమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన దేవి నవరాత్రుల ఉత్సవాల్లో అంబేద్కర్ కాలనీలోని శ్రీ శ్రీ దుర్గామాత ఆలయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అమ్మవారి చీరలు, ముక్కుపుడకల వేలంపాటలు ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించగా, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బూర్గుల నవీన్ కుమార్ అమ్మవారి ముక్కుపుడకను రూ. 1,15,000కి కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ, "గ్రామ ప్రజలందరినీ చల్లగా చూడమని అమ్మవారిని ప్రార్థిస్తున్నాను. ఐదు సంవత్సరాల పాటు అమ్మవారి విగ్రహాన్ని నేను ఇప్పిస్తాను. ప్రతి సంవత్సరం మొదటి పూజను స్వయంగా నిర్వహిస్తాను" అని తెలిపారు. భక్తులందరినీ మంచి మార్గంలో నడిపేలా అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు, వివిధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో నిండిపోయి, పండుగ శోభను మరింతగా పెంచింది.

## ఆధ్యాత్మిక శాంతి, ప్రజల అభివృద్ధి రెండూ సమపాళ్లలో సాగాలి

-బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టిపిసిసి అధ్యక్షుడు



**తుర్కయంజాల్,అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూర్ గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి అభిషేక ఆనంద ఆలయం ప్రధాన ద్వారం, గర్భాలయం గడప పూజ మరియు హెూమం కార్యక్రమం విజయదశమి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, శాసన మండలి సభ్యుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ విచ్చేసి స్వామి దర్శనం చేసుకున్నారు. ఆయనను కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆలయ అభివృద్ధిపై అభినందనలు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో ఎం.ఎల్.సీ. ఏ.వి.ఎన్. రెడ్డి, తెలంగాణ రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు మల్ రెడ్డి యాదిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సిహెచ్. భాస్కర్ చారి, సభ్యులు పి. జైపాల్ రెడ్డి, డి. అంజయ్య తదితరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

## ఘనంగా విజయ దశిమి వేడుకలు

- మైసిగండిలో మైసమ్మ అమ్మవారికి అభిషేకం
- పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్ రెడ్డి, పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా





**కడ్తాల్, అక్టోబర్ 3 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల వ్యాప్తంగా దసరా వేడుకలు గురువారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో, పట్టణంలో, ప్రజలు ఆనందోత్సవాల నడుమ విజయదశమి వేడుకలు చేసుకున్నారు. తొమ్మిది రోజుల పాటు వివిధ అలంకారాలలో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి రోజు సందర్భంగా శమీ పూజ, ఆయుధ పూజ, వాహనాలకు పూజలు చేశారు. ఒకరికొకరు జమ్మీ ఆకు ఇచ్చిపుచ్చుకుంటూ ఆత్మీయ ఆలింగానాలు చేసుకుని దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మైసిగండి మైసమ్మ ఆలయంలో అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, హెూమం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి దంపతులు, పిసిసి శ్రీనివాస్ గౌడ్ దంపతులు, మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా దంపతులు, డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ చైర్మన్ సిరోలి పంతు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎస్ఐ మధుకర్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన మడుపు నరేందర్




**ఎలిగేడు, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
విజయదశమి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలోని విశ్వకర్మ సంఘం మండల యూత్ అధ్యక్షుడు మడుపు నరేందర్ శుక్రవారం ఎలిగేడు ఎస్ఐ మధుకర్ను మర్యాదపూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుకర్ మాట్లాడుతూ
“విజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. ప్రతి ఇంటా ఆనందాలను నింపుతూ, సమాజంలో శాంతి, సౌభాగ్యం నెలకొల్పాలి” అని ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న పోలీస్ వ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

## కూన శ్రీశైలం గౌడ్‌కు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు



**షాపూర్ నగర్, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ను విజయదశమి సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణులు కూన శ్రీశైలం శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో సత్కరించారు. పండుగ సందర్భంగా నాయకుడిని కలిసిన ప్రతి ఒక్కరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.
**ఈ సందర్భంగా కూన శ్రీశైలం మాట్లాడుతూ**
“విజయదశమి పండుగ ప్రతి ఇంటా శాంతి, సౌభాగ్యం నింపాలి. ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతున్నాను. నియోజకవర్గం ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు హృదయపూర్వక శుభాకాంక్షలు” అని తెలిపారు.

## కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా దసరా మహోత్సవాలు



**ఆల్విన్ కాలనీ, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని అంబిర్ చెరువు కట్ట మరియు శివమ్మ కాలనీ రామాలయం వద్ద గురువారం రాత్రి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో దసరా పండుగ మహోత్సవాలు కన్నుల పండుగలా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి శాసనసభ్యుడు, పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై జమ్మిచెట్టుకు పూజ చేసి, బాణసంచా కాల్చి, రావణాసురుని బొమ్మ దహనం చేశారు. ప్రజలతో కలిసి పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు.
**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ**
“ఈ విజయదశమి ప్రజలందరికీ కొత్త విజయాలు, ఆనందాలు, ప్రేమలు, ఉత్సాహం తీసుకురావాలి. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యంతో ఉండాలి” అని ఆకాంక్షించారు.
కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ “ప్రతి సంవత్సరంలాగానే ఈసారి కూడా దసరా పండుగను ఘనంగా నిర్వహించాం. సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు. డివిజన్ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు” అని తెలిపారు.

## “దుర్గాదేవి దయతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలి”

### ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దసరా పండుగను పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘాల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకురాళ్లు బిఆర్ఎస్ ఎల్పీ విప్, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ను ఆయన నివాస కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.
**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ**
“చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా తెలంగాణ ప్రజలు అత్యంత వైభవంగా దసరా పండుగను నిర్వహిస్తారు. దుర్గాదేవి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యంతో, సుఖసంతోషాలతో జీవించాలి” అని ఆకాంక్షించారు.

## హైదరాబాద్ సిటీ కమిషనర్ సజ్జనర్‌ను కలిసిన వికలాంగుల హక్కుల ప్రతినిధులు




**హైదరాబాద్, అక్టోబర్ 3(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హైదరాబాద్ సిటీ కమిషనరేట్‌లో నూతనంగా సిటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనర్‌ను శుక్రవారం నాడు వికలాంగుల హక్కుల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 2016 వికలాంగుల హక్కుల చట్టంలోని ముఖ్యమైన సెక్షన్లు ం సెక్షన్ 7, 91, 92, ప్రత్యేక కోర్టుల ఏర్పాటు, అన్ని పోలీస్ స్టేషన్లలో అనుకూలత, పోలీసుల ప్రత్యేక బాధ్యతల అంశాలపై కమిషనర్‌కు వివరించారు. ఈ అంశాల అమలుకు సంబంధించి సిటీ పోలీస్ హైదరాబాద్ పరిధిలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సజ్జనర్‌కు మెమోరాండం అందజేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ, “నా వంతు బాధ్యతను తప్పకుండా నిర్వర్తిస్తాను” అని హామీ ఇచ్చారు. అలాగే రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగుల నాయకులతో కలిసి చట్టాలు, హక్కులపై ప్రత్యేకంగా ఒక సెమినార్ నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. కమిషనర్‌ను కలిసిన వారిలో ఎంపీడీవో, జవాబు ఛానల్ సీఈఓ నల్గొండ శ్రీనివాస్, టీవీహెచ్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో దుర్గామాత నిమజ్జనం



**ఇబ్రహీంపట్నం , అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పెద్దతుండ్లలో దుర్గామాత నిమజ్జనోత్సవం శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరిగింది. నవరాత్రుల పూజల అనంతరం అమ్మవారికి గ్రామస్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రత్యేక వాహనంలో అమ్మవారిని ఊరేగించారు, మహిళలు మంగళహారతులు, బాజాభజంత్రీల నడుమ ఈ ఊరేగింపు సాగింది. అనంతరం చెరువులో అమ్మవారిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానవాళికి మార్గదర్శిగా గౌతమ బుద్ధుడు

### యువ నాయకుడు సురేష్



**తలకొండపల్లి, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అశోక విజయదశమి సందర్భంగా తలకొండపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో బౌద్ధ దమ్మా ప్రచార కమిటీ మరియు కోకో సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు గౌతమ బుద్ధుని మహా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. “ప్రతి ఇంటిలో ఒక బుద్ధుడు” అనే కాన్సెప్ట్‌తో బుద్ధుని బోధనలు ప్రజలకు చేరవేసే దీక్షగా ఈ కార్యక్రమం కొనసాగింది. మూడవ రోజు బుద్ధుని చరిత్రను ప్రజలకు పరిచయం చేస్తూ డీజే బ్యాండ్‌తో, మహిళా తల్లుల ఆటపాటలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం విగ్రహాన్ని వేలం వేసి, దక్కించుకున్న వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ మాట్లాడుతూ “గౌతమ బుద్ధుడు ప్రపంచ మానవాళికి మార్గదర్శి, శాంతి, ప్రేమ, అహింస, కరుణ, ధర్మ సిద్ధాంతాల ప్రబోధకుడు. ఆయన బోధనలు నేటి సమాజానికి అత్యంత అవసరం. బుద్ధుని జీవితం స్ఫూర్తిదాయకం, ఆయన బోధనలు ప్రతి ఒక్కరి జీవితాన్ని ప్రకాశవంతం చేస్తాయి” అని పేర్కొన్నారు. బుద్ధం శరణం గచ్ఛామి, సంఘం చరణం గచ్ఛామి” అంటూ జై బుద్ధ నినాదాలతో కార్యక్రమం ముగిసింది.

## దుర్గాభవాని అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



**అచ్చంపేట, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అచ్చంపేట మండల పరిధిలోని బొమ్మన్‌పల్లి గ్రామంలో విజయదశమి సందర్భంగా నిర్వహించిన దుర్గాభవాని అమ్మవారి ప్రత్యేక పూజల్లో బీజేపీ యువ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు పాల్గొన్నారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వరికుప్పల ఆంజనేయులు, మండల అధ్యక్షులు కాట్రావత్ జ్యోతి, గణేష్ మోదీ, శంకర్ మాదిగ, పొలం ఆంజనేయులు, వడ్లకొండ సళేశ్వరం, నాగయ్య, పంగ బాలస్వామి, భగవంతు, గంట అంజి, మల్లాజీ, కనుకటి అజయ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి రాజావారితో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం

-దసరా జమ్మి పూజలో పాల్గొన్న రాజావారు
- అభివృద్ధి అంశాలపై చర్చ



**వనపర్తి, అక్టోబర్ 03 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రతి ఏడాది దసరా పండుగ సందర్భంగా వనపర్తి రాజావారు కృష్ణదేవరావు ప్రత్యేకంగా వనపర్తికి విచ్చేసి జమ్మి పూజలో పాల్గొనడం ఆనవాయితీగా మారింది. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం రాజావారిని కలసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. రాజావారి సంస్థాన కాలం నుండి నేటి వరకు వనపర్తి ప్రాంత అభివృద్ధి అంశాలపై ఇద్దరూ విశేషంగా చర్చించారు. అనంతరం రాజావారు ఏర్పాటు చేసిన తేనేటి విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు పాల్గొన్నారు.



డిజిపి శివధర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

## సొంతూరిలో డీజీపీ బత్తుల శివధర్ రెడ్డి దసరా పండుగ..

### కుటుంబంతో కలిసి సంబురం



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర డిజిపిగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా విజయదశమి పండుగ సంబరాల్లో పాల్గొనడానికి తన సొంత గ్రామమైన ఇబ్రహీంపట్నం మండలం పెద్దతుండ్లకు విచ్చేసిన డీజీపీ బత్తుల శివధర్ రెడ్డి దంపతులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. డప్పులు , డోళ్లు , భజంత్రీలు , బాణాసంచాలతో గ్రామస్తులంతా కలిసి వారిని దసరా ఉత్సవాలకు ఆహ్వానించారు. గ్రామంలో నిర్వహించిన భారీ దసరా ఊరేగింపులో శివధర్ రెడ్డి దంపతులు , కుటుంబీకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆంజనేయస్వామి టెంపుల్?లో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. జమ్మి పూజ కార్యక్రమంలో విజయదశమి సందర్భంగా జమ్మిపూజ నిర్వహించిన తర్వాత గ్రామంలో దుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన శివధర్ రెడ్డి , హేమలత దంపతులు , కుటుంబ సభ్యులు. ఇబ్రహింపట్నం పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఇబ్రహింపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా పూర్వ గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకట్ రమణారెడ్డి గ్రామ పూర్వ ప్రజాప్రతినిధులు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు అధికారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఈత కొడుతూ వ్యక్తి మృతి

**జోగులాంబ అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: మల్దకల్ మండలంలోని దాసరపల్లి గ్రామంలో బోయ హనుమంతు తండ్రి సవారన్న వయసు (33 )సంవత్సరాలు. గురువారం తన స్వగ్రామం దాసరిపల్లి లో ఓ బావిలో తాగిన మైకంలో ఈత కొడుతూ ఊపిరాడక మరణించాడు. మృతుడు హనుమంతు భార్య పూజారి శంకరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు మల్దకల్ ఎస్సై. నందీకర్ తెలిపారు.

# రాజీవ్ నగర్ కాలనీలో అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు

**బోడుప్పల్, అక్టోబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ రాజీవ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాలు వద్ద దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జమ్మిచెట్టు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించగా, రావణాసురుని బొమ్మను పటకాలతో దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మాజీ కార్పొరేటర్ దానగాళ్ల అనితా యాదగిరి హాజరై జమ్మిచెట్టు పూజను నిర్వహించారు. అనంతరం రావణాసుర ప్రతిమను ప్రజల సమక్షంలో దహనం చేశారు.పండుగ సందర్భంగా డివిజన్ ప్రజలు జమ్మి ఆకులను పరస్పరం పంచుకుంటూ ఆలయ్ బలయ్ తీసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దానగాళ్ల యాదగిరి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతమే విజయదశమి అని పేర్కొన్నారు. తన డివిజన్ ప్రజలందరికీ అమ్మవారి



కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన రాజీవ్ నగర్ కాలనీ యూత్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉత్సవాల్లో డివిజన్ అధ్యక్షులు గోపు రాములు, కాలనీ ఉపాధ్యక్షులు నానాజీ, డబుల్ బెడ్రూం అధ్యక్షులు చిప్పల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి తుక్కోజి అమరేందర్, గౌరవ అధ్యక్షులు అన్నందాసు భిక్షపతి, కోశాధికారి కిల్లారి అశోక్, ముఖ్య సలహాదారులు రాజగోపాల్, కుమారస్వామి, సతీష్ కుమార్, శ్రీరాములు, ఇంచార్జులు వెంకటేష్, సంతోష్, బాలు, విజయ్, అనిల్ కుమార్, జనార్ధన్, విశ్వనాథ్, గణేష్, హరినాథ్, యూత్ కమిటీ అధ్యక్షులు గడ్డి రమేష్, చి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు. యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై పండుగ ఉత్సవాన్ని మరింత వైభవంగా మార్చారు.

## సమరానికి సై... స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

### మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఉమ్మడి పెబ్బేరు మండలం బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అవకాశం వేరు... ఆత్మసంతృప్తి వేరు.ప్రజల గుండెల్లో నిలిచినవాడే నిజమైన నాయకుడు. టార్చ్ లైట్ వేసి వెదుకుతున్నారు... కారు గుర్తుకే ఓటు వేయాలని నిర్ణయించుకున్నారు ప్రజలు. భవిష్యత్తు మనది... భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుద్దాం ఆయన అని పిలుపునిచ్చారు. ప్రజలు నిత్యచైతన్యవంతులు, సేవాభావం ఉన్నవారినే ఆదరిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల్లో డబ్బులు ప్రధానమికాదని, ప్రజా సమస్యలపై పోరాడే ధైర్యమే విజయానికి దారి చూపుతుందని హితవు పలికారు. "మీ అభ్యర్థిని మీరే నిర్ణయించండి. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకొనే వారినే గుర్తించండి. మీ అభిప్రాయాన్ని గౌరవించే బాధ్యత నాది" అని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, మండల అధ్యక్షులు వనం రాములు, వెంకటస్వామి, పట్టణ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి, వైస్ చైర్మన్ కరేస్వామి, మాజీ జెడ్పీటీసీ పెద్దింటి వెంకటేష్, విశ్వరూపం, హరిశంకర్ నాయుడు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా జాగృతి అధ్యక్షుడిగా గుంజపడుగు హరిప్రసాద్



**కరీంనగర్, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జాగృతి బలోపేతంలో భాగంగా కరీంనగర్ జిల్లా జాగృతి అధ్యక్షుడిగా గుంజపడుగు హరిప్రసాద్‌ను నియమిస్తూ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియామక ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లాలో జాగృతి కార్యకలాపాలను బలోపేతం చేయడంతో పాటు బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు, సాంస్కృతిక పరిరక్షణ కార్యక్రమాలను విస్తరించేందుకు ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ "జాగృతి అధ్యక్షురాలు నామీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కవిత ఇచ్చే సూచనల మేరకు నాయకులందరిని కలుపుకొని జిల్లాలో జాగృతి బలోపేతానికి కృషి చేస్తాను" అని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## దుర్గామాతను దర్శించుకున్న కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
విజయదశమి సందర్భంగా నగునూరులోని శ్రీ దుర్గాభవాని ఆలయంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.అలాగే టవర్ సర్కిల్ వద్ద ప్రతిష్ఠించిన దుర్గామాతను దర్శించి పూజలు నిర్వహించారు. భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చివరి పూజా కార్యక్రమంలో కూడా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు పాల్గొన్నారు. పండుగ సందర్భంగా భక్తుల సందడి నెలకొంది.

## మల్యాలపల్లిలో నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**రామగుండం, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



రామగుండం కార్పొరేషన్ పరిధిలోని మల్యాలపల్లిలో నిర్వహించిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదం స్వీకరించారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు. కార్యక్రమంలో స్థానిక భక్తులు, కమిటీ సభ్యులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తబితా ఆశ్రమంలో దసరా వేడుకలు ఘనంగా




**రామగుండం, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో రామగుండం తబితా ఆశ్రమంలో దసరా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని నిస్సహాయ పిల్లలతో కలిసి మద్దెల దినేష్ పండుగ సంబరాలు జరిపారు. సౌజన్య దినేష్ ఆధ్వర్యంలో పిల్లలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజు, ఆర్.ఎం.ఓ అప్పారావు ముఖ్య అతిథులుగా హాజరై, "అందరూ బాగుండాలిఅందులో మనం ఉండాలి" అంటూ ఆశ్రమ పిల్లలకు అండగా ఉంటామని తెలిపారు. నేటి ఈ పిల్లలే రేపటి మేధావులని కొనియాడారు.అనంతరం అన్నదానం, పండ్లు, స్వీట్లు, కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మారుపల్లి నవీన్, అన్వర్, పానుగంటి రవి, తొడుపునూరి రమేష్ కుమార్, ఎంఏ.గౌస్, వీరేందర్ నాయక్, విమల, మద్దెల దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ, శాస్త్రి జయంతి సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి ఘన నివాళులు



**హుజురాబాద్, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



భారతీయ జనతా పార్టీ హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి గాంధీ విగ్రహానికి, శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ సత్యం, అహింస మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించారని, ఆయన ఆశయాలను తరతరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రి ప్రధానమంత్రి అయ్యేనాటికి దేశంలో ఆహార సంక్షోభం నెలకొన్న సమయంలో, 1965 యుద్ధంలో దేశాన్ని సమర్థవంతంగా నడిపించారని గుర్తుచేశారు. జై జవాన్, జై కిసాన్ నినాదంతో దేశాన్ని ముందుకు తీసుకెళ్లిన శాస్త్రి సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, యాంసాని శశిధర్, బోరగల సారయ్య, కొడిమ్యాల పవన్, కొలిపాక వెంకటేష్, క్యాస వెంకటేష్, తూర్పాటి రాజశేఖర్, పర్థం రాము తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఆర్ఎస్ఎస్ కొత్త శాఖ ప్రారంభం



**తిమ్మాపూర్, అక్టోబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో విజయదశమి సందర్భంగా ఆర్ఎస్ఎస్ కొత్త శాఖను ప్రారంభించారు. జెండా గద్దె వద్ద నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులు, యువత, మహిళలు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఖండ కార్యవాహ ఆవుల కుమార్ హాజరై ఆటలు, పాటల ద్వారా ఆర్ఎస్ఎస్ ఆశయాలను వివరించారు.ఆర్ఎస్ఎస్ 1925లో విజయదశమి రోజున మహారాష్ట్రలో ప్రారంభమై, నేడు దేశవ్యాప్తంగా విస్తరించిన శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తోంది. సభ్యత్వ నమోదు లేకుండానే ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా గుర్తింపు పొందిందని ఆయన తెలిపారు. వ్యక్తి వికాసం ద్వారా సమాజ నిర్మాణం లక్ష్యంగా శాఖల ద్వారా సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.కొత్త శాఖ ప్రారంభోత్సవంలో తరుణ, బాల, శిశు, మహిళలతో పాటు మండల ఉప ప్రముఖ్ కన్నం సాయి కృష్ణ, స్వయంసేవకులు పాల్గొన్నారు.

## పేద ఆర్యవైశ్యులకు ఉచిత కాశి యాత్ర



**కరీంనగర్, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గంప నారాయణ అనసూర్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ఆర్యవైశ్యులకు ఉచితంగా పది రోజుల కాశి యాత్రను నిర్వహించారు. 90 మందిని రెండు బస్సుల్లో తరలిస్తూ వైశ్య భవన్ వద్ద యాత్రను మాజీ మంత్రి గంగుల కమలాకర్, జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కన్న కృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ "చాలా డబ్బున్నవారు కూడా చేయలేని సేవను గంప శ్రీనివాస్ చేస్తున్నాడు. వేద కుటుంబాల కోరికను తీర్చడం అభినందనీయం" అని ప్రశంసించారు. కన్న కృష్ణ మాట్లాడుతూ "ఈ కాలంలో చిన్న దానం చేసి ప్రచారం చేసుకునే పరిస్థితుల్లో, గత సంవత్సరం 90 మందిని, ఈ సంవత్సరం మరో 90 మందిని పూర్తిగా తన ఖర్చులతో కాశీకి తీసుకెళ్లడం గొప్ప విషయం. డబ్బున్నవారు పేదలకు సహాయం చేయాలి" అని సూచించారు.కార్యక్రమంలో చిదుర సురేష్, పడకండి శ్రీనివాస్, పెద్ది లక్ష్మీనారాయణ, వాల రమణారావు పాల్గొన్నారు. గంప శ్రీనివాస్ దంపతులకు దామోదర్ సన్మానం చేశారు.

# ఉల్లంపల్లి రోడ్డు దుస్థితిపై గ్రామస్థుల ఆవేదన



**చిగురుమామిడి, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి గ్రామ రహదారి పరిస్థితిపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న వర్షం పడితేనే రోడ్డు పూర్తిగా చిత్తడవుతూ రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నదని, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఉల్లంపల్లి నుండి సుందరగిరి, హుస్నాబాద్ మార్గాల్లో రహదారి లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, పాఠశాల విద్యార్థులు, వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. “ఎంఎల్ఏలు మారుతున్నారు, మా రోడ్డు మాత్రం మారడం లేదు” అంటూ ఎమ్మెల్యే సతీష్ కుమార్ దృష్టికి సమస్య వెళ్లడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిరుజల్లుకే చిత్తడవుతున్న రహదారి పరిస్థితిని చూసి, “మా ఊరికి పట్టించుకునే నాధుడు లేడా?” అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రజాప్రతినిధులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మంచిరెడ్డి కిషన్ రెడ్డికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన వంగేటి లక్ష్మారెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎలిమినేడు గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి (బంటి), రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, తుర్క యంజాల్ పీఏసీఎస్ డైరెక్టర్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ప్రభువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజలంతా సుఖసంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలి


**వంగేటి లక్ష్మారెడ్డి, రైతుబంధు మాజీ చైర్మన్**



**తుర్కయంజాల్, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలోని తుర్కయంజాల్ మున్సిపల్ ప్రాంతం తొర్రూరు గ్రామంలో విజయదశమి సందర్భంగా రంగనాయకుల స్వామి గుట్టపై నిర్వహించిన జమ్మిలో కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రైతుబంధు మాజీ చైర్మన్, తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి పాల్గొన్నారుఈ సందర్భంగా గ్రామస్థులతో అలైబలై తీసుకొని, ప్రజలంతా సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని భగవంతుని ప్రార్థించారు. గ్రామ ప్రజలతో మమేకమై, పండుగ ఉత్సాహాన్ని పంచుకుంటూ, గ్రామ అభివృద్ధిపై తన నిబద్ధతను వ్యక్తపరిచారు.

# గ్రూప్-2 విజేతలకు ఘన స్వాగతం

**మాధవానిపల్లిలో ఊరేగింపు**



**అమ్రాబాద్, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హమ్రాబాద్ మండల పరిధిలోని మాధవానిపల్లి గ్రామంలో సామ్రాట్ అశోక విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే శాంతి జ్ఞాన ర్యాలీ నిర్వహించగా, గ్రూప్-2 పరీక్షల్లో ఎంపివోలుగా ఎంపికైన చెట్టుక్రింది నాసర్, నూనె రాజీవ్‌లకు గ్రామస్థుల ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. బావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యార్థులలో చదువుపై ఆసక్తి పెంచేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ పెద్దలు, యువకులు, పార్టీలకతీతంగా నాయకులు పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.

# వ్యక్తి నిర్మాణమే దేశ నిర్మాణం ఆర్ఎస్ఎస్ లక్ష్యం



**కరీంనగర్, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాల సందర్భంగా టవర్ సర్కిల్ శాఖ ఆధ్వర్యంలో రాందేవ్ బాబా మందిర్‌లో విజయదశమి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ వ్యవస్థ ప్రముక్ దావులూరి మురళీధర్ జీ మాట్లాడుతూ “వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం” అని పేర్కొన్నారు. 1925లో ప్రారంభమైన ఆర్ఎస్ఎస్ నేడు దేశవ్యాప్తంగా విస్తరించి, హిందుత్వ జీవన విధానాన్ని విశ్వశాంతికి ఆధారంగా ప్రచారం చేస్తోందన్నారు. హిందువుల ఐక్యత, సామాజిక సమరసత, కుటుంబ విలువలు, స్వాధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌర బాధ్యతలు వంటి అంశాలపై పంచ పరివర్తన కోసం ప్రతి కుటుంబంలో ఆచరణ అవసరమని సూచించారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా ఇంటింటి జనజాగరణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జోహార్ మాల్ రాందేవ్ సేవా సమితి అధ్యక్షులు, పుర ప్రముఖులు, కార్యకర్తలు, స్వయంసేవకులు పాల్గొన్నారు.

# పోలీసు జాగిలం డానీ మృతి పట్ల ఘన నివాళులు

**కమీషనర్ గౌష్ ఆలం**



**కరీంనగర్, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ పోలీస్ శాఖలో పదేళ్ల పాటు విశేష సేవలందించిన ట్రాకర్ జాగిలం డానీ అనారోగ్యంతో మృతి చెందింది. డానీ మృతికి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, శుక్రవారం ఉదయం మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 2015 బ్యాచ్‌కు చెందిన డొబెర్మెన్ పిన్‌శ్చర్ జాతి డానీ, దొంగతనాలు, హత్యల వంటి అనేక కేసుల పరిష్కారంలో కీలక పాత్ర పోషించింది. కమిషనరేట్ పరిధిలో నిందితుల పట్టుకోవడంలో తన ప్రత్యేక శిక్షణతో విశ్వసనీయ సేవలందించింది. డానీ సేవలను కొనియాడిన కమిషనర్ గౌష్ ఆలం, “ఇది పోలీస్ శాఖకు తీరని లోటు” అని పేర్కొన్నారు. డానీకి గత పదేళ్లుగా హ్యాండ్లర్‌గా సేవలందించిన ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ టి. మురళికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ జానిమియా, డాగ్ హ్యాండ్లర్‌లు మురళి, రాజు, శంకర్, మహేందర్, కపిల్, రాజిరెడ్డి, రాజు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిసిన కప్పాడు నాయకులు.





**ఇబ్రహీంపట్నం ,అక్టోబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)** స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి. మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి ) అన్నారు. దసర పండుగ పురస్కరించుకొని స్థానిక ఎలిమినేడు వ్యవసాయ క్షేత్రంలో బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇబ్రహింపట్నం మాజీ ఎమ్మెల్యే మంచి రెడీ కిషన్ రెడ్డి ను , రాష్ట్ర నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి ని మరియాదపూర్వకం కలిసి వారికి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ కార్యకర్తలు సత్తా చాటాలని , పార్టీ అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు తెలిపారు. కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు దొరకడం లేదని,వారు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలు విఫలం చెందరు అని వారు అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో అనేక విధాలుగా అభివృద్ధి చేశాని వారు తెలిపారు. తొందర్లో పార్టీ సమావేశం నిర్వహించుకొని సర్పంచ్ అభ్యర్థులకు ఎంపిటిసి అభ్యర్థులకు ఆశావావుల పార్టీ అభ్యర్థి పేర్లు మండల్ కమిటీకి పంపివాలని తెలిపారు. వారిని కలిసిన వారిలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుతల జలంధర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్,మాజీ పార్టీ అధ్యక్షులు ఉడుతలా శంకరయ్య గౌడ్, మాజీ పిఎస్ఎస్సి డైరెక్టర్ లు బూడిద బోజి రెడ్డి,బూడిద బల్ రెడ్డి, SC సెల్ మండల్ నాయకులు జంగిల్ మహేష్, మండల నాయకులు ఎరుపుల యాదయ్య , పలుపు ధనంజయ , నిట్టు మల్లయ్య , జంగలి శంకర్,మండల యూత్ నాయకులు జంగిలి శివకుమార్ , మాజీ వార్డ్ సభ్యులు జగన్, జంగిలి ప్రభాకర్, గ్రామం యూత్ నాయకులు నిట్టు మహేష్ ,నిట్టు శ్రీనివాస్, ఎంఆర్పీఎస్ గ్రామ అధ్యక్షులు జంగిలి లింగం,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ






**అచ్చంపేట, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బల్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలతో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నిజంగా కష్టపడే వారికి మాత్రమే అవకాశాలు కల్పిస్తామని, రాజకీయ అవగాహన లేకుండా తప్పుడు ప్రచారం చేయొద్దని హితవు పలికారు. ప్రజలే తగిన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి చేర్చాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న సంకష్ట కన్వీనర్ భద్రయ్య





**కరీంనగర్, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జై వాసవినేడు శుక్రవారం సందర్భంగా కరీంనగర్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని సంకష్ట కన్వీనర్, డైరెక్టర్ రాచమల్ల భద్రయ్య దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ డైరెక్టర్లు పాల్తేపు శ్రీనివాస్, పాల్తేపు మల్లికార్జున్, పాత కృష్ణమూర్తి, శ్రీ ధర్మశాస్త్ర సేవా ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ గుండ రాదాకిషన్, పెద్ది సాయి తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది.

# కరీంనగర్ పట్టణంలో అట్టహాసంగా రావణ దహనం, మహిషాసుర సంహారం



**కరీంనగర్, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పట్టణంలో పలుచోట్ల రావణాసురుని సంహారం, మహిషాసుర సంహారం కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు. మార్క్‌ఫెడ్ గ్రౌండ్‌లో రాంలీలా కార్యక్రమంలో భాగంగా రావణాసురుని వధకు బాణం విసిరిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అలాగే రేకుర్తి పెంటకమ్మ చెరువు వద్ద ఏర్పాటు చేసిన రావణ దహనం కార్యక్రమంలో పాల్గొన్నారు. మహాశక్తి ఆలయం వద్ద మహిషాసురుడి దిష్టిబొమ్మను దగ్గం చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, “ధర్మరక్షణ కోసం చెడుపై మంచి సాధించిన విజయమే దసరా పర్వదినం” అని పేర్కొన్నారు. అధర్మానికి, అక్రమాలకు, అరాచకాలకు పాల్పడే వారిపై ధర్మమే విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాలకు భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి, “జై దుర్గాభవానీ” నినాదాలతో సంబరాలు జరిపారు.

# అట్టహాసంగా విజయదశమి ఉత్సవాలు

## రావణ సంహారం, దుర్గామాత నిమజ్జన

**వరంగల్, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ పట్టణంలో ఘనంగా రావణాసురుని సంహారం, దుర్గామాత నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. కోత్తవాడ గోపాల స్వామి గుడి తోట మైదాన రావణాసురుని వధను రిమోట్ కంట్రోల్ ద్వారా ప్రారంభించిన గౌరవ అటవీ, పర్యావరణ, దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ మురళీధర్, జిహెచ్ఎంసి మేయర్ గుండు సుధారాణి. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్ స్వామి, మాజీ కార్పొరేటర్లు యెలుగం లీలావతి సత్యనారాయణ, దామెర సర్వేష్, కాంగ్రెస్ నాయకులు నవీన్ రాజ్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు సిరిబోయిన రాజు, సభ్యులు చిప్ప వెంకటేశ్వర్లు, కొక్కుల సతీష్, అరుణ్, పున్ని తదితరులు పాల్గొన్నారు. సీఐ కరుణాకర్, ఎస్సై సాంబయ్య ఆధ్వర్యంలో బందోబస్తు పకడ్బందీగా నిర్వహించారు. భరతనాట్యం, ఆటపాటలతో అలరించిన వారికి కమిటీ బహుమతులు అందజేసింది. సురేఖ మేడం, సుధారాణి మాట్లాడుతూ భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో ఈ సంవత్సరం సద్దుల బతుకమ్మ, దసరా పండుగలు ఘనంగా జరిగాయని తెలిపారు.



**కమాన్‌పూర్ సెంటినరీ కాలనీలో దుర్గాదేవి నిమజ్జన వేడుకలు**



సీ-2 క్వార్టర్‌లలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి.

దసరా పండుగ తెల్లవారు జామున ట్రాక్టర్‌పై విగ్రహాన్ని ఊరేగించి, గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.

మహిళలు కోలాట నృత్యాలతో పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఈ కార్యక్రమంలో రత్నాపుర్ మాజీ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు, దుబ్బాక సత్య రెడ్డి-జ్యోతి రెడ్డి, సంతోష్ యాదవ్, వీరన్న, కొప్పుల రావు, జక్కుల మనోహర్ రావు, బీముని సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# యాచారం లో జమ్మి చెట్టు పూజ









**యాచారం,అక్టోబర్ 3 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
విజయదశమి వేడుకలను పురస్కరించుకొని యాచారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ప్రవీణ్ కుమార్ శర్మ జమ్మి చెట్టు వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నక్కర్త లో లక్ష్మీ నరసింహా స్వామి గుట్ట (మల్లన్న దేవాలయం) వద్ద ఉన్న జమ్మి చెట్టు వద్ద భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు .మరియు మేడిపల్లి శివారులో చెర్వు వద్ద ఉన్న జమ్మి చెట్టు వరకు యువకులు మహిళలు భక్తులు ర్యాలీగా వెళ్లి జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు . మేడిపల్లి వాటర్ ట్యాంక్ వద్ద హనుమాన్ దేవాలయం నుండి ర్యాలీగా వెళ్లి భక్తులు జమ్మిచెట్టుకు పూజలు చేశారు . అనంతరం అలై బలై తీసుకుని ఒకరికి ఒకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బోడ కృష్ణ, మాజీ ఎంపిటిసి శ్రీశైలం, పీఆర్జీ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరీ రవీందర్ గుప్తా, పురం రాజిరెడ్డి , కలకొండ బీరప్ప, మాజీ ఉపసర్పంచ్ సింగం కృష్ణ, తెలంగాణ ఉద్యమకారులు కలకొండ అంజయ్య, బట్టు భూపాల్ రెడ్డి , సురేందర్ రెడ్డి , మధుకర్ రెడ్డి ,పురం కృష్ణారెడ్డి , గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# కరీంనగర్, సిరిసిల్ల జడ్పీ పీఠాలపై కాషాయ జెండా ఎగరబోతుంది





## బండి సంజయ్ కుమార్

**కరీంనగర్, అక్టోబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాధ్యక్షులు, జడ్పీటీసీ ప్రభారులతో ఈఎన్ గార్డెన్స్‌లో జరిగిన సమావేశం రాజకీయ ఉత్సాహాన్ని రగిలించింది. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ సమావేశంలో పాల్గొని, బీజేపీ విజయ లక్ష్యాన్ని స్పష్టంగా ప్రకటించారు. "ఈసారి కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ ఛైర్మన్ పీఠాలను బీజేపీ కైవసం చేసుకుంటుంది. చరిత్రను తిరగరాయబోతున్నాం" అంటూ ఆయన ధీమా వ్యక్తం చేశారు.ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఎప్పుడెప్పుడు ఎన్నికలు జరుగుతాయా? అని ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. తాను కూడా అదే ఆశతో ఉన్నానని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ ముందుకు సాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే సోయే లేదని, కోర్టు తిడుతుందనే భయంతో, కేంద్ర నిధులు వస్తాయనే ఆశతోనే ఎన్నికలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. తాజా మాజీ సర్పంచులు, మహిళలు, వృద్ధులు, రైతులు, యువత, ఉద్యోగులు, నిరుద్యోగులే ఈసారి బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లుగా మారుతున్నారని పేర్కొన్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమని, ప్రజలు బీజేపీ వైపే చూస్తున్నారని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపికకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం సర్వేలు నిర్వహిస్తోందని, గెలుపే ప్రాతిపదికగా టిక్కెట్లు కేటాయిస్తామని తెలిపారు. టిక్కెట్ రాకపోయినా బాధపడొద్దని, పార్టీ పదవులు సహా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు.గ్రామాల అభివృద్ధి కేంద్రంతోనే సాధ్యమని, గత ఆరు సంవత్సరాల్లో రూ.20,000 కోట్ల నిధులను కరీంనగర్ అభివృద్ధికి తీసుకొచ్చామని గుర్తుచేశారు. ప్రతి ఊరికి రోడ్లు, బోర్లు, కమ్యూనిటీ హాళ్లు నిర్మించామని, ప్రజా సమస్యల పరిష్కారానికి వారానికి ఒకటి రెండు రోజులు కరీంనగర్‌కు వస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు నిధులివ్వకపోవడంతో పంచాయతీలు నిర్వీర్యమయ్యాయని, కాంగ్రెస్ హామీల్లో ఒక్కటైనా అమలయ్యిందా? అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల జిల్లా నాయకుడు సురేందర్ రావు మాట్లాడుతూ, గత సెస్ ఎన్నికల్లో కేటీఆర్‌కు చుక్కలు చూపించామని, బండి సంజయ్ కుమార్ తమకు అన్ని విధాలుగా అండగా నిలిచారని, జన్మంతా ఆయనకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. సమావేశంలో గంగాడి సత్యనారాయణ, రెడ్డబోయిన గోపి, బాస సత్యనారాయణ, సునీల్ రావు, డి. శంకర్, బోయినిపల్లి ప్రవీణ్ రావు, కోమాల అంజనేయులు, వాసాల రమేశ్, రామ్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.బండి సంజయ్ కుమార్ చివరగా మాట్లాడుతూ, "ఈసారి కరీంనగర్, సిరిసిల్ల జడ్పీ పీఠాలపై కాషాయ జెండా ఎగరబోతుంది. నాయకులంతా సమన్వయంతో కలిసి పనిచేసి కొత్త చరిత్రను సృష్టిద్దాం" అని పిలుపునిచ్చారు.

# ఆంజనేయస్వామి ఆలయంలో ఎర్రోళ్ల రాఘవేందర్‌కు ఘన సన్మానం



**కడ్తాల్, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని కడ్తాల్ పట్టణ కేంద్రంలోని గదరాల గుండు ఆంజనేయస్వామి ఆలయంలో తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్‌ను ఘనంగా సన్మానించారు. గత సంవత్సరంలాగే ఆలయానికి సున్నం, పెయింటింగ్ పనులు స్వయంగా చేపట్టి సేవలందించిన రాఘవేందర్‌ను ఆలయ ప్రధాన పూజారి తిరునగిరి శ్రీధర్ పంతులు, మాజీ ఉప సర్పంచ్ గూడూరు జంగా రెడ్డి ఆధ్వర్యంలో సత్కరించారు.ఈ సందర్భంగా రాఘవేందర్ మాట్లాడుతూ, ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, దానిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో దసరా, బతుకమ్మ పండుగలకు ఉన్న విశిష్టతను గుర్తుచేశారు. కడ్తాల్ గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే జమ్మి ఉత్సవం గ్రామీయుల ఐక్యతకు, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్న కేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పాలాది ఆంజనేయులు, కడ్తాల్ మాజీ సర్పంచ్ తిరునగిరి వేణు పంతులు, గ్రామ పెద్దలు కంలికర్ చందోజి, ఆమన్గల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, గూద రాములు యాదవ్, కడ్తాల్ మాజీ ఎంపీటీసీ చేగూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. పండుగ శోభను మరింత పెంచిన ఈ సన్మాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది.

# సత్యం అహింస సిద్ధాంతాలను ప్రపంచానికి అందించిన జాతిపిత మహాత్మాగాంధీ

### కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా

**కడ్తాల్, అక్టోబర్ 3 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
సత్యం, హహింస, శాంతి అనే సిద్ధాంతాలతో భారత స్వాతంత్ర ఉద్యమానికి రూపకల్పన చేసిన గొప్ప నేత మహాత్మా గాంధీజీ అని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ లు అన్నారు. గురువారం కడ్తాల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ సత్యం, అహింస ద్వారా ప్రపంచాన్ని మార్చవచ్చని నిరూపించారని ఆయన ఆదర్శాలు నేటికీ శాంతియుతమైన, న్యాయపరమైన సమాజాన్ని నిర్మించడానికి స్ఫూర్తినిస్తున్నాయని. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్రం సాధించిన నాయకులలో జాతిపిత మహాత్మా గాంధీజీ అగ్రగన్యుడని సత్యమును అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలని పేర్కొన్నారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మయ్య, నాయకులు రాఘవేందర్, వెంకటేష్, సిద్ధి గారి సురేష్, బిక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి యువసేన ఆధ్వర్యంలో గాంధీ, శాస్త్రి గారికి ఘన నివాళు

## -దసరా శుభాకాంక్షలు



**నాగర్‌కర్నూల్, అక్టోబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నాగర్‌కర్నూల్ పట్టణంలోని గాంధీ పార్కు వద్ద వాసవి యువసేన ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రికి ఘన నివాళులు అర్పించారు. గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి సత్కరించడంతో పాటు, శాస్త్రి గారి జీవిత విశేషాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వాసవి యువసేన అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్ కుమార్ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న బిల్లా కంటి హరిబాబు, డివి నారాయణ మాట్లాడుతూ గాంధీ మహాత్ముని అహింసా సిద్ధాంతం ఆధారంగా ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సాధ్యమైందని పేర్కొన్నారు. లాల్ బహుదూర్ శాస్త్రి గారి నిజాయితీ, నిరాడంబర జీవితం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని, "జై జవాన్ జై కిసాన్" నినాదం ద్వారా దేశానికి మార్గదర్శకత్వం వహించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు డివి నారాయణ, క్యాషియర్ గంధం ప్రసాద్, ఉపాధ్యక్షులు బాదం పరమేష్, హరిబాబు, రామ్మోహన్ రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. దేశభక్తి, సాంస్కృతిక విలువలు, పండుగ శోభను సమన్వయంగా ప్రజల్లోకి చేర్చిన ఈ కార్యక్రమం ప్రశంసలు అందుకుంది.





# కొత్త ఇంటికి సమంత..

## -"కొత్త ప్రయాణం" అంటూ పోస్ట్..
## -ఫ్యాన్స్‌లో అనేక సందేహాలు

దసరా పండగ సందర్భంగా తన అభిమానులకు ఓ స్పెషల్ అప్డేట్‌ను ఇచ్చింది సౌత్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు. "కొత్త ప్రయాణం" అంటూ సోషల్ మీడియాలో ఓ ఫోటోను షేర్ చేసిన ఆమె, మళ్లీ ఒక్కసారిగా ఫ్యాన్స్‌లో, నెటిజన్లలో ఆసక్తిని రేకెత్తించారు. ఇటీవల ఆమె రెండో పెళ్లి వార్తలు మీడియాలో హల్‌చల్ చేస్తున్న నేపథ్యంలో, "కొత్త ప్రయాణం" అనే మాట మరింత చర్చనీయాంశంగా మారింది. అయితే సమంత పోస్ట్ చేసిన "కొత్త ప్రయాణం" అనే విషయం పెళ్లికి సంబంధించినది కాదు. కొత్త ఇంటికి షిఫ్ట్ అయిన క్రమంలో ఈ కామెంట్ చేసింది. ఇక కొత్త ఇంటి ఫోటోను ఆమె స్వయంగా షేర్ చేసింది. ఇంటి గోడపై " SAM అనే లోగోను స్టైలిష్‌గా ఏర్పాటు చేయగా, అదే ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే ఇది హైదరాబాద్‌లోని ? లేక ముంబయిలోనా? అన్నది ఇంకా స్పష్టంగా తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా, బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు, సమంత మధ్య గత కొంతకాలంగా సన్నిహిత సంబంధం ఉందని ప్రచారం సాగుతోంది. వీరిద్దరూ 'ది ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్' సిరీస్‌ల్లో కలిసి పని చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి వీరిద్దరూ కలిసి పలు ఈవెంట్లకు హాజరై మీడియా కంట పడుతున్నారు. దీంతో సమంత త్వరలో రెండో వివాహం చేసుకోనుందన్న వార్తలు వస్తూనే ఉన్నాయి. తాజాగా ఆమె కొత్త ఇంటికి షిఫ్ట్ కావడం ఈ వార్తలకు మరింత బలం చేకూర్చినట్లైంది. అయితే దీనిపై సమంత నుంచి ఇంకా ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. ఇక సినిమాల పరంగా చూస్తే, సమంత ప్రస్తుతం రెండు ప్రాజెక్టులపై పని చేస్తోంది. ఒక్కటి పాన్-ఇండియా స్థాయిలో రూపొందుతున్న "రక్త్ బ్రహ్మాండ: ది బ్లడీ కింగ్‌డమ్", మరొకటి కుటుంబ కథా చిత్రంగా తెరకెక్కుతున్న "మా ఇంటి బంగారం". ప్రస్తుతం ఈ రెండు సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి. అభిమానులు చాలా కాలంగా సమంతను పెద్ద తెరపై మళ్లీ చూడాలనుకుంటుండగా, ఈ సినిమాల విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. "కొత్త ఇంటి లోగోతో, కొత్త జీవితం వైపు అడుగులు వేస్తున్న సామ్.. త్వరలో మరిన్ని వివరాలు వెల్లడించనున్నారా?" అనే ఉత్కంఠతో ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.

# నానితో సినిమాకు క్లాప్ కొట్టిన ఓజి దర్శకుడు సుజిత్

ఓజి విడుదల కాక ముందే నాని హీరోగా దర్శకుడు సుజీత్ ఓ సినిమా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏడాది దాటినా మరో అప్‌డేట్ లేకపోవడంతో ఈ చిత్రం క్యాన్సిల్ అయిందనే రూమర్స్ ఇటీవల వచ్చాయి. 'ఓజీ' ప్రమోషన్స్‌లోనే సుజీత్ వాటికి చెక్ పెట్టారు. నానితో సినిమా ఉంటుందని స్పష్టం చేశారు. తాజాగా ఈ చిత్రాన్ని ప్రారంభించారు. దసరాని పురస్కరించుకుని ఈ సినిమాని లాంఛనంగా హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ వేడుకకు హీరో వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరై, ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టారు. చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. సంబంధిత ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. సినిమాలోనూ కలిసి నటిస్తున్నారా? అంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుందని, మరిన్ని అప్‌డేట్స్ రాబోతున్నాయని నిర్మాత వెంకట్ బోయనపల్లి తెలిపారు. సుజీత్ 'ఓజీ' విజయాన్ని ఆస్వాదిస్తుండగా.. నాని 'ది ప్యారడైజ్'లో నటిస్తున్నారు. 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న చిత్రమిది. నానితో చేయబోయే సినిమా 'ఓజీ' యూనివర్స్‌లోకి వస్తుందా? అన్న ప్రశ్నకు ఇటీవల సుజీత్ సమాధానమిచ్చారు. తన తొలి సినిమా 'రన్ రాజా రన్' స్టైల్‌లో ఉంటుందని, 'ఓజీ' యూనివర్స్‌లో భాగం కాదని తెలిపారు. ఈ చిత్రానికి 'బ్లడీ రోమియో' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. కానీ, అధికారిక ప్రకటన లేదు.

# శ్రీముఖి అందాలకు ఫిదా అవ్వాల్సిందే..

## ట్రెడిషనల్ లుక్‌లో ఎంతబాగుందో..

శ్రీముఖి గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ బ్యూటీ 1993 మే 10 తెలంగాణలోని నిజమాబాద్ జిల్లాలో జన్మించింది. ఈ బ్యూటీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఇక ఈ అమ్మడుకు సినిమాలు అంటే అమితమైన ఇష్టం. దీంతో పటాస్ కామెడీ షోతో బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చి, తన మాటతీరు, అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. తర్వాత సూపర్ సింగర్ 9లో యాంకరింగ్ చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. యాంకరింగ్ లోనే కాకుండా పలు సినిమాల్లో నటిస్తూ నటిగా మంచి ఫేమ్ సంపాదించుకుంది. మొదట త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన జులాయి సినిమాలో అల్లు అర్జున్ సోదరి రాజీ పాత్రలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత చాలా సినిమాల్లో కీలక పాత్రల్లో మెరిచింది ఈ ముద్దుగుమ్మ. ముఖ్యంగా ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైంది. తర్వాత చాలా సినిమాల్లో నటించి తన నటనతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఇలా ఓ వైపు సినిమాలు, మరో వైపు షోలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తుంది. ఇక ఇటీవల బిగ్ బాస్ అగ్ని పరీక్షలో యాంకరింగ్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా బ్లూ కలర్ పరికిణిలో తన అంద చందాలతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.






# రాజు గారి గది 4 కూడా వచ్చేస్తోంది..

## అయితే ఈ సారి ఏ కాన్సెప్ట్‌తో అంటే..!

తెలుగు ప్రేక్షకుల్ని భయపెట్టిన హారర్ ఫ్రాంచైజీ 'రాజు గారి గది' ఇప్పుడు మళ్లీ మెరుపులు మెరిపించేందుకు సిద్ధమవుతోంది. యాంకర్-డైరెక్టర్ ఓంకార్ ఆరేళ్ల గ్యాప్ తర్వాత ఈ సిరీస్‌లో నాలుగో భాగాన్ని ప్రకటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రం పేరు రాజు గారి గది 4: శ్రీచక్రం. తాజాగా విడుదలైన ఫస్ట్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో కాళికా మాత ఉగ్రరూపంలో దర్శనం ఇవ్వగా, ఎర్రచీరలో ఉన్న ఓ మహిళ దేవీ వైపు నడుచుకుంటూ వెళ్తుండటం హారర్, మిస్టికల్ ఎలిమెంట్స్‌ను సూచిస్తోంది. పోస్టర్‌కు జత చేసిన ట్యాగ్ లైన్ ఆసక్తి రేపుతుంది. ఈసారి కథా నేపథ్యం పూర్తిగా భక్తి, భయాల మిశ్రమంగా ఉండనుంది. 'కాళికాపురం' అనే ఊరిలోని కాళికా మాత ఆలయం, శ్రీచక్రం మహిమ, భక్తి వల్ల మేల్కొనే అమ్మవారు వంటి అంశాలతో హారర్, థ్రిల్లర్, కామెడీని మిక్స్ చేస్తూ ఓ కొత్త డైవైన్ యూనివర్స్‌ను నిర్మించనున్నట్టు చిత్రబృందం వెల్లడించింది. రాజు గారి గది హిట్ కావడంతో దానికి సీక్వెల్స్ చేస్తూ వస్తున్నారు ఓంకార్. ఇప్పటికే రాజు గారి గది2, రాజు గారి గది3 చిత్రాలు హిట్ కావడంతో రాజు గారి గది4 కు శ్రీకారం చుట్టారు. 'రాజు గారి గది 4: శ్రీచక్రం' సినిమా 2026 దసరా సందర్భంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రారంభ దశలో ఉన్న స్క్రిప్ట్ వర్క్ పూర్తైన తర్వాత షూటింగ్ మొదలవుతుంది. 2015లో వచ్చిన 'రాజు గారి గది' బాక్సాఫీస్ దగ్గర విజయాన్ని నమోదు చేయగా, 2017లో 'రాజు గారి గది 2', 2019లో 'రాజు గారి గది 3' ప్రేక్షకులను అంతగా అలరించకలేకపోయాయి. అందుకే ఓంకార్ గ్యాప్ తీసుకుని మళ్లీ ఈ కొత్త కాన్సెప్ట్‌తో తిరిగి వస్తున్నారు. భక్తి, హారర్, థ్రిల్లర్ మేళవింపుతో 'శ్రీచక్రం' కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించనుంది. క్యాస్టింగ్‌కి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

# మీసాల పిల్లా.. నీ ముక్కు మీద కోపం తగ్గాలే పిల్లా..



అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తున్న ఫ్యామిలీ ఎంటైర్టైనర్ 'మన శంకర వరప్రసాద్‌గారు'. నయనతార కథానాయిక. అనిల్ రావిపూడి దర్శకుడు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మాతలు. సంక్రాంతి కానుకగా సినిమా విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఈ సినిమాలోని ఫస్ట్ సింగిల్ 'మీసాల పిల్ల' ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. ఈ ఆల్బమ్‌ని స్పెషల్ కాన్సెప్ట్‌గా డిజైన్ చేయడం విశేషం. 'మీసాల పిల్లా.. నీ ముక్కు మీద కోపం కొంచెం తగ్గాలే పిల్లా..' అంటూ ఈ పాట సాగింది. లెజెండరీ గాయకుడు ఉదిత్ నారాయణ్ పాటను ఆలపించారు. నాస్టాల్జియా, మెలోడీ కలగలుపుగా వస్తున్న ఈ పాట అందరికీ నచ్చుతుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: సమీర్‌రెడ్డి, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: శ్రీమతి అర్చన, నిర్మాణం: షైన్‌స్క్రీన్స్ అండ్ గోల్డ్ బాక్స్ ఎంటైర్టైన్మెంట్స్.